# 6

# భవిష్యత్ కాలానికి ఆదరణ

## (యోహాను 14)

*"నేను మీయొద్ద ఉండగానే యీ మాటలు మీతో చెప్పితిని ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును శాంతి మీకనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను; లోకమిచ్చునట్లుగా నేను మీకనుగ్రహించుట లేదు; మీ హృదయములను కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి. నేను వెళ్ళి మీయొద్దకు వచ్చెదనని మీతో చెప్పిన మాట మీరు వింటిరి గాదా. తండ్రి నా కంటె గొప్పవాడు గనుక మీరు నన్ను ప్రేమించిన యెడల నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నానని మీరు సంతోషింతురు. ఈ సంగతి సంభవించినప్పుడు, మీరు నమ్మవలెనని ఆది సంభవింపకముందే మీతో చెప్పుచున్నాను. ఇకను మీతో విస్తరించి మాటలాడను; ఈ లోకాధికారి వచ్చుచున్నాడు. నాతో వానికి సంబంధములేదు. ఆయినను నేను తండ్రిని ప్రేమించుచున్నానని లోకము తెలిసికొనునట్లు తండ్రి నాకు ఆజ్ఞాపించినది నెరవేర్చుటకు నేనీలాగు చేయుచున్నాను. లెండి, యిక్కడనుండి వెళ్ళుదము" (25–31 వచనాలు).*

ఆయన సిలువవేయబడక మునుపు గురువారపు రాత్రి మేడగదిలో అపొస్తలులతో యున్నప్పుడు, రాబోవు కష్టకాలపు భవిష్యత్తు వారికొరకు వేచియుండెనని దానికి సిద్ధపడుటకు ఆదరణ మాటలను వారికి చెప్పాడు. ఈ మాటలు వారికి సర్వోన్నత ప్రాముఖ్యముగలవి మరియు శాశ్వత భావమును కల్గియున్నవి, అవి మనకు కూడా సంబంధించినవి. ఆయన వారితో చెప్పిన ఆ బోధలను మనము ఎలా దాచుకోగలము "వారితో వుండగనే" (14:25)! మనకు ఈ రోజున ఉన్నట్లు ప్రతి మరుసటిరోజు మన అవసరములు గడుపుట మనకు ఎలా ఉన్నదో వారికి ఆయన మటలు అలా అన్వేషణ దీపమువలె వెలుగు నిచ్చెను.

### ఆత్మ నాయకత్వము

అపొస్తలుల పనికి నడిపింపు అవసరమైయుంటుంది. తండ్రి పరిశుద్ధాత్మను సహాయముగా వారికి పంపుతాడని యేసు వారికి చెప్పాడు. ఇది పరిశుద్ధాత్మ సంబంధమైన క్రొత్త నిబంధనపు గొప్ప వాగ్దానము. ఇది పరిశుద్ధాత్మ ఏమి చేస్తాడో దానిని ఇది క్లుప్తముగా వర్ణిస్తుంది. యేసు ఈలాగు చెప్పాడు, "ఆదరణ కర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును" (14:26). తండ్రి ఈ ఆదరణ కర్తను (*paraklētos*), యేసు నామమున పంపుతాడు. ఆయన క్రీస్తును మహిమపరచి హెచ్చించుట ఆయన పనియైయుండెను. ఆయన రెండు ముఖ్యమైన పనులు చేయవలసియుండెను: క్రొత్త ప్రత్యక్షత ద్వార "అన్ని" విషయములను వారికి బోధించుట మరియు యేసు వారికి మునుపు ఏమి బోధించాడో వాటిని జ్ఞాపకముచేయుట. క్రీస్తు వేసిన పునాది మీద నడిపించుట పరిశుద్ధాత్మ పని.

పరిశుద్ధాత్మ యొక్క రాక అలాగే మనకు కూడ యివ్వబడెను. అపొస్తలులు మరియు ఇతర దైవప్రేరిత రచయితల ద్వార పరిశుద్ధాత్మ లేఖనములను అందించాడు. పెంతెకొస్తు దినమున

అపొస్తలుల మీద పరిశుద్ధాత్మ పరలోకమునుండి కుమ్మరించ బడ్డాడు. ఈ పరిశుద్ధాత్మలోనికి బాప్తిస్మపు అధికారము అపొస్తలులకు దేవుని చిత్తమును లోకమునకు బయలుపరచుట, ఇతర క్రైస్తవులకు అద్భుత వరములను పంచుట అనుగ్రహించబడినది, మరియు అద్భుతములను స్థిరపరచుటను అనుగ్రహింపబడెను, అపొస్తలులతో నిలిసియుండుటకు పరిశుద్ధాత్మ ఏమై ఉన్నాడో మనం శక్తిలో మరియు బయలుపరచిన దేవుని వాక్య సత్యమందు నివసించుటవలన పరిశుద్ధాత్మ మనయెడల అట్టివాడై ఉంటాడు.

## నిశ్చలమైన శాంతి

సహజముగా, వారు చీకటియైన భవిష్యత్తు వైపు చూచినప్పుడు, అపొస్తలులు వారి హృదయములకు శాంతి కొరకు వెదికారు. యేసు ఇలా చెప్పాడు, "శాంతి మీకనుగ్రహించి వెళ్లుచున్నాను" "నా శాంతినే మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను, లోకమిచ్చునట్టుగా నేను మీగనుగ్రహించుటలేదు" (14:27ఎ). శాంతి స్థిరమైనది, మరియు దిగ్భ్రాంతిలో మరియు కలతలో నిశ్చలమైనది. నెమ్మదిని ప్రసాదించకుండ యేసు వారిని విడిచిపెట్టలేదు, ఆయన వారిని విడిచివెళ్ళినది వాస్తవమైన శాంతి, ఏమి జరుగుచున్నదో దానిని తెలుసుకొనుట వలన కలుగు శాంతి వస్తుంది. ఆయన వెడలిపోవునప్పుడు వారికి మాటలద్వార అందించిన శాంతి మాత్రమేకాదు కాని ముందు రోజులలో వారితో ఆయన నివసించుటద్వారా శాంతిని వారికి అనుగ్రహించాడు. "నేను వెళ్ళి మీయొద్దకు వచ్చెదనని మీతో చెప్పిన మాట మీరు వింటిరి గదా" (14:28ఎ). వారు వెంటనే యేసు ఆత్మీయంగా ఉంటాడని వారు తెలుసుకుంటారు. తర్వాత, ఆయన నూతన విధానములో వారితో ఉంటాడు.

వారికి విడిచి వెళ్ళే శాంతి మరియు అనుగ్రహింపబోవు శాంతి లోకము యిచ్చే శాంతి వంటిది కాదు. లోకము హాని నుండి లేదా కష్టమునుండి తప్పించే స్వాతంత్ర్యమును మాత్రమే ఇవ్వగలదు – మరియు లోకము చాలా తరచుగా ఈ రకమైన శాంతిని ఇవ్వలేదు. అలాంటి శాంతి మంచి పరిస్థితులలో మాత్రమే లభిస్తుంది, మరియు కొన్నిసార్లు అప్పుడు కూడా ఇవ్వలేదు. అపొస్తలులకు యేసునుండి సంక్షోభాల మధ్యకూడ శాంతి లభిస్తుంది.

యేసు ప్రజలకు కూడ ఇప్పుడు శాంతిని అందిస్తున్నాడు. ఆయనను వెంబడించువారికి శాంతి ప్రసాదిస్తాడు. మనము విశ్వాసము మరియు విధేయతలో ఆయన యొద్దకు వస్తే ఆయన శాంతిని ఇస్తాడు, తర్వాత, మనలను శోధన చుట్టుకొన్నప్పుడు, ఆయన నూతన శాంతిని ఆయన ఉనికి ద్వారా అందిస్తాడు. అపొస్తలులు ముందుగా వచ్చు విపత్తును చూశారు, క్రీస్తు భౌతికముగా లేకుండనే వారు భవిషత్‌ను చూశారు. ఈ ప్రతిబింబమును వారిని కదిలించింది. వారి విరిగిపోతున్న లోకము కోర్కెల ముక్కల కుప్పగాను మరియు వ్యర్థమైన ప్రణాళికలుగాను ఉన్నట్లు వారికి కన్పించింది. వారి కలవరపడే హృదయాలు శాంతికొరకు ఏడ్చినవి, మరియు యేసు దానిని వారికి అందించాడు "మీ హృదయములు కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి" అని ఆయన చెప్పాడు (14:27బి). "భవిష్యత్ అంతటిని గురించి నాకు తెలుసు, దానిలో ఏమి జరుగబోతుందో నాకు తెలుసు, మరియు నేను మిమ్ములను దాని గుండా నడిపిస్తాను" అని ఆయన సూచించాడు.

## విశ్వాసపు నిశ్చయత

భవిష్యత్ కూడ విశ్వాసమును జ్ఞప్తికి తెస్తుంది. గొప్ప విషయములు జరిగియుండెను, కాని అపొస్తలులు వాటి అర్థమును అవగాహన చేసుకోవలసియున్నది. యేసు వారికి ఇలా చెప్పాడు,

> నేను వెళ్ళి మీయొద్దకు వచ్చెదనని మీతో చెప్పిన మాట మీరు వింటిరి గదా, తండ్రి నాకంటె గొప్పవాడు గనుక మీరు నన్ను ప్రేమించినయెడల నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నానని మీరు సంతోషింతురు. ఈ సంగతి సంభవించినప్పుడు, మీరు నమ్మవలెనని అది మీకు సంభవింపకముందే మీతో చెప్పుచున్నాను (14:28, 29).

నిజమైన విశ్వాసము క్రీస్తు మాటల మీద నిర్దేశించబడినది (రోమీయులకు 10:17). ఆయన మాట వినేవారికి దానిని అంగీకరించి, మరియు ఆ మాట ప్రకారము విశ్వాసము మరియు ప్రేమతో ప్రవర్తించేవారికి మాత్రమే ఆ విశ్వాసము కల్గుతుంది.

అపొస్తలులు యేసు మాటలను అంగీకరించిన వ్యక్తులుగా, యేసు వారియొద్దనుండి వెడలిపోవుటను వారు ఆనందించవలసియుండెను. దేవుని గొప్ప ప్రణాళిక యొక్క మరొక దశలోనికి ఆయన ప్రవేశించుటను వారు నమ్మికయుంచగలిగి యుండాలి, ఆయన తన తండ్రియొద్దకు తిరిగి వెళ్లుచుండెను. భూమి మీద ఆయన తండ్రి చిత్తమును నెరవేర్చి, ఆయన తండ్రి కుడిపార్శ్వమున కూర్చుండి పరలోకపు ఉద్దేశమును కొనసాగించుటకు తన స్థానమును అలంకరించవలసియుండెను. ఆయన చెప్పిన మాటలను బట్టి అపొస్తలులకు ఈ వెడలిపోవుట బలమును కల్గించింది. "ఈ సంగతి సంభవించినప్పుడు, మీరు నమ్మవలెనని అది మీకు సంభవింపకముందే మీతో చెప్పుచున్నాను" (14:29) అని ఆయన వారికి వాగ్దానము చేశాడు.

అపొస్తలులకు యేసు సిలువ మరియు మరణము భూమి బ్రద్దలయ్యే అనుభవమో మనము దాని ఊహించగలము. ఈ గొప్ప దుఃఖమును దృష్టిలో ఉంచుకొని, యేసు వారికి ఇలా చెప్పాడు,

> ఇకను మీతో విస్తరించి మాటలాడను; ఈ లోకాధికారి వచ్చుచున్నాడు, నాతో వానికి సంబంధమేమియు లేదు. అయినను నేను తండ్రిని ప్రేమించుచున్నానని లోకము తెలిసికొనునట్లు తండ్రి నాకు ఆజ్ఞాపించినది నెరవేర్చుటకు నేనీలాగు చేయుచున్నాను. లెండి, యిక్కడనుండి వెళ్ళుదము (14:30, 31).

యేసు ఈ మాటలు చెప్పుచున్నప్పుడు అపవాధి, "ఈ లోకాధికారి" వలన ఈడ్వబడినవారు కూడిరి. అయన శోధనలు, దెబ్బలు మరియు చావు కొద్ది గంటలు మాత్రమే దూరముగా ఉండియున్నవి.

అన్నిటికంటె గొప్పదైన పోరాటము చివరిదశకు వచ్చినదని యేసు అపొస్తలులకు జ్ఞాపకము చేశాడు. తనను తాను సిలువకు అప్పగించుటద్వార పాపమెరుగని క్రీస్తు సిలువను బలిపీఠముగా మార్చి మరియు లోక పాపములకొరకు బలి అర్పించబడు గొఱ్ఱె పిల్లగా మారుతాడు. యేసు ఈ సంఘటనలకు సమీపించుట ఆయన తన తండ్రిని ఎంతగా ప్రేమిస్తున్నాడో తెలుపుతాయి. ఆయన సిలువకు తనను తాను అప్పగించుకొనుట ఎందుకనగా ముందుగా ఆయన తన తండ్రి చిత్తమునకు విధేయుడగుటయే. ఆయన తన తండ్రి నుండి

ఆజ్ఞపొందాడు, మరియు దానికి విధేయుడగుటకు నిశ్చయించుకున్నాడు.

**ముగింపు**

అపొస్తలులకు యేసు గురువారపు రాత్రి చెప్పిన సంగతులు వారి మనస్సులలో అస్పష్టముగా ఉండెను; ఆయన ముందుగా చెప్పిన సంఘటనలు జరిగిన తర్వాత వారు జ్ఞాపకం చేసుకుంటారు, అర్థము చేసుకుంటారు మరియు విశ్వాసం ఉంచుతారు. యేసు వారికి చెప్పిన సంగతులన్నియు జరుగవలసియున్నవి.

భవిష్యత్‌ను చూస్తే అది ఎల్లప్పుడు కలవర పెట్టునదియైయుండెను, కాని ప్రత్యేకముగా తలక్రిందులుగా జేసే సహవాసపు తుఫాను మేఘాలు ఆ భవిష్యత్తును కంపించి రాబోవు కష్టకాలాలు చూస్తూ పరిశుద్ధాత్మ నడిపింపును, ఆయన తెచ్చే శాంతి, మరియు విశ్వాసమును ఆయన మాటలద్వార సృజించాడు. ఆయన మనకు కూడ అదే చేశాడు, ఆయన శిష్యులందరికి, పరిశుద్ధాత్మ నాయకత్వమును కల్పించాడు, నెమ్మదియైన శాంతిని, విశ్వాసపు నమ్మకమును కల్పించాడు. మనము విందాము, నేర్చుకుందాము, విశ్వసించుదాము మరియు ఆయన శాంతిని పొందుదాము.

---

*"యేసు క్రీస్తు (రెండువేల) సంవత్సరాలక్రితం జీవించాడు" మనము బైబిల్ తెరచు చెప్పవలసియున్నది ... ఆయన జీవించాడు ... ఆయన మాట్లాడాడు ... ఆయన చనిపోయాడు అని చెప్పవలసిన వారమైయున్నామా? బోధించేవాడు వ్యాకరణ వేత్త, మరియు లేఖకుడు ... మనము క్రీస్తు ఒకప్పుడు ఏమైయున్నాడు కాదు, కాని ఆయన ఈ రోజు ఏమైయున్నాడు అని వాక్యమును తెరచి చదివి తెలుసుకోవలసినవారమైయున్నాము. అవి దైవికమైన జీవిత చరిత్రయొక్క ముక్కలుగా ఉన్నవి – దైవికమైన (డైరీ) లోని చినిగిన పేజీలలోని వదలిన ముద్రలవలె ఉన్నవి. ఆయన గతించిన నిన్నటివలె ఈ రోజు అలాగే ఉన్నాడు. ఆయనకు వెయ్యి సంవత్సరములు ఒకరోజువలె ఉన్నది; అందువలన అది నిన్నటి ఉదయము మాత్రమే అని ఆయన కాలాన్ని లెక్కిస్తాడు, ఎందుకనగా, మానవులు ఆయన ముఖమును చూచారు మరియు ఆయన స్వరమును విన్నారు. సువార్తలు చదివేవారికి అవి క్రొత్తగా ఉదయపు వార్తా పత్రికవలె ఉంటాయి."*[1]

---

సూచన

[1]F. B. Meyer, *The Gospel of the King* (Grand Rapids, Mich.: Baker Book House, 1949), 31-32.